నేటి దినపత్రిక

# సూర్య

శనివారం
16 డిసెంబర్
2023
పేజీలు 8

పల్నాడు జిల్లా






# రసవత్తరం... కోడి పోరు





- బ్రహ్మనాయుడు కోడిని చేతబూనిన మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి
- నాయకురాలు నాగమ్మ శివంగిడేగను చేతబూనిన కొంగర సుబ్రహ్మణ్యం
- పల్నాటి ఉత్సవాల్లో పాల్గొన్న చలమారెడ్డి, వినుకొండ మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు

**కారంపూడి, మేజర్ న్యూస్**

పౌరుషానికి ప్రతీక కారంపూడి వీరాచార ఉత్సవాలని మాచర్ల ఎమ్మెల్యే, పల్నాడు జిల్లా అభివృద్ధి కమిటీ చైర్మన్ పిన్నెల్లి. రామకృష్ణరెడ్డి అన్నారు. అలనాటి పల్నాటి చరిత్ర లో చేపట్టిన కోడిపోరు ఘట్టాన్ని పీఠాధిపతి పిడుగు తరుణ్ చెన్నకేశవ అయ్యగారితో కలిసి వీర్ల దేవాలయ ఆవరణలో కోడిపందేలను నిర్వహించారు. మాచర్ల రాజ్యం తరపున పల్నాటి బ్రహ్మనాయుడి చిట్టిమల్లు ను ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి చేతబూనారు, గురజాల రాజ్యం తరపున నాయకురాలు **మిగతా 3వ పేజీలో**

# మార్పు తథ్యం..!!



**నేటి దిన పత్రిక సూర్య బ్యూరో, పల్నాడు జిల్లా**

వైసిపి అధినేత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి వ్యూహాత్మక నిర్ణయాలు స్వంత పార్టీ నేతలకే కాకుండా ప్రతిపక్ష టిడిపి నేతలకు సైతం అర్థం కాక తలలు పట్టుకుంటున్నారు.వై నాట్ 175 లక్ష్యంగా వ్యూహాత్మక అడుగులు వేస్తోన్న జగన్ ప్రతి నియోజకవర్గంను సొంతం చేసుకునే లక్ష్యంలో భాగంగా నిర్ణయాలు తీసుకుం టున్నారు. నాలుగు న్నర ఏళ్ళ పాలనలో ఎమ్మెల్యేలపై నియోజక వర్గాల వచ్చిన అసంతృప్త లను పరిగణలోకి తీసుకుని అభ్యర్థులను మార్పుకు శ్రీకారం చుట్టారు. జంబ్లింగ్ విధానంలో సిటింగ్ ఎమ్మెల్యేలను మరో నియోజకవర్గాని వెళ్ళే విధంగా స్థాన చలనం చేయాలని నిర్ణయించారు. ఇప్పటకే 11 మందికి స్థాన చలనం చేశారు. అదే విధంగా మరి కొన్నఇ నియోజకవర్గాలలో స్థాన చలనం చేయాలని నిర్ణయించినట్లుగా సమాచారం అందుతోంది. చిలకలూరిపేటకు **మిగతా 3వ పేజీలో**

- సామాజిక కోణంలోనే కూర్పు
- మొహమాటాలకు తావులేకుండా నిర్ణయం
- కొన్ని సీట్లకు జంబ్లింగ్ విధానం
- అవసర మనుకుంటే సీటు గల్లంతే
- ఇప్పటికే చిలకలూరిపేట చేంజ్
- సత్తెనపల్లికి ఎమ్మెల్యే నంబూరు పంపే యోచన..?
- నర్సరావుపేటపై మల్లగుల్లాలు
- ఈనెల చివరి వారంలో పల్నాడు సీట్లు కొలిక్కి



# మోటార్ బైక్ దొంగ అరెస్ట్

## 34 బైకులు స్వాధీనం

**నరసరావుపేట మేజర్ న్యూస్**

మోటార్ బైకు దొంగ యూతం వీరభద్రరావు ను అరెస్ట్ చేసి అతను వద్ద నుంచి 34 బైక్ లను స్వాధీన పరుచుకున్నట్లు పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి తెలిపారు. నరసరావుపేట జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ వివరాలు వెల్లడించారు. నరసరావుపేట మహేస్ ఆద్వర్యంలో వినుకొండ రూరల్ సి.ఐ. సుధాకర్ బాబు, ఐనవోలు పోలీస్ స్టేషన్ ఎస్ఐ.లక్ష్మీనారాయణ రెడ్డి మరియు వారి సిబ్బంది సహాయముతో పల్నాడు జిల్లా, బాపట్ల జిల్లా మరియు గుంటూరు జిల్లాలలో బైకు దొంగతనాలకు పాల్పడుతున్న దొంగను గుర్తించి శుక్రవారం అరెస్టు చేసామని తెలిపారు. మోటర్ బైక్ దొంగను చాకచక్యంగా పట్టుకున్న పోలీసులను ఎస్పీ అభినందించారు.

## మహోన్నత వ్యక్తి పొట్టి శ్రీరాములు



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: బాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటులో భాగంగా , ఆంధ్రప్రదేశ్ అవతరణకు తన ప్రాణాలు సైతం పణంగా పెట్టిన మహోన్నత వ్యక్తి పొట్టి శ్రీరాములు అని సత్తెనపల్లి ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు చల్లంచర్ల సాంబశివరావు అన్నారు. ఛాంబర్ ఆఫ్ కామర్స్ సత్తెనపల్లి, వాసవి ఫ్యామిలీస్ క్లబ్ అద్వర్యంలో ఘనంగా పొట్టి శ్రీరాములు వర్దంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పట్టణములోనీ గాంధీ చౌక్ లో ఉన్న గాంధీ బొమ్మల వద్ద అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వాసవి ఫ్యామిలీస్ సత్తెనపల్లి శాఖ ఆధ్వర్యంలో మహిళమూర్తులు ఈ కార్యక్రమానికి పునూకోవటం అభినందనీయమని చలివేంద్ర సంఘము అధ్యక్షులు సింగరి మదుసుధనరావు అన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి ఫ్యామిలీస్ కార్యవర్గం కోట నాగ వరలక్ష్మి, జవ్వాజి లక్ష్మీ, రంగా రమాదేవి , కొప్పురావూరి రమాలక్ష్మీ, కటకం అన్నపూర్ణ, దేవతి సుబ్బారావు, జమిలి రాధాకృష్ణమూర్తి, అచ్యుత శివప్రసాద్, కొత్తూరి విశ్వేశరరావు, మద్ది వెంకటేశ్వరరావు, దివ్వెల శ్రీనివాసరావు, కోట వెంకట బసవయ్య, రెడ్డి శ్రీనివాసరావు, చందులూరి కోటేశ్వరరావు, పాల్గొన్నారు.

## 71వ పొట్టి శ్రీరాముల వర్ధంతి



దుర్గి, మేజర్‌న్యూస్: మండల కేంద్ర మైన దుర్గిలో బస్టాండ్ సెంటర్ లో వున్న అమర జీవి పొట్టి శ్రీరాములు వారి 71వ వర్ధంతిని శుక్రవారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రజాసంఘ నాయకులు ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా దళిత బహుజన సంక్షేమ సేవా సంఘ రాష్ట్ర అధ్యక్షులు కుక్కమూడి ప్రసాద్ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర అవరతణ కోసం 58రోజులు ఆమరణ నిరాహారదీక్ష చేసి ప్రాణత్యాగం చేసిన మహనీయులు అన్నారు. ఆయన ఆశయాల సాధన కోసం సామాజిక సృహ కలిగిన ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఆర్యవైశ్య యువజన సంఘం దుర్గి మండల అధ్యక్షులు కాసుల లక్ష్మీనారాయణ, బేడ బుడగ జంగం రాష్ట్ర నాయకులు కప్పెరపెద్దిరాజు దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం నాయకులు కుందుర్తి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

**ఆర్యవైశ్య కళ్యాణమంటప ప్రాంగణంలో...**

చిలకలూరిపేట, మేజర్ న్యూస్ పట్టణంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపం ఆవరణలో శుక్రవారం అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిధిగా వైయస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్ నాయుడు పాల్గొని మాట్లాడారు. జాతి గర్వించదగిన గొప్ప నాయకుడు, త్యాగశీలి పొట్టి శ్రీరాములు అని రాజేష్ నాయుడు కొనియాడారు. తొలుత ప్రాంగణంలో ఉన్న అమరజీవి పొట్టిశ్రీరాములు, జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

# ప్రాణత్యాగ నిరతుడు పొట్టి శ్రీరాములు

సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఆర్య వైశ్య యువజన సంఘం నాయకులు చౌట శ్రీనివాసరావు అధ్వర్యంలో పొట్టి శ్రీరాములు వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సత్తెనపల్లి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఆతుకూరి నాగేశ్వరరావు సత్తెనపల్లి మెయిన్ రోడ్డులో ఉన్న పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు బలిదానం ఫలితమే ఆంధ్రప్రదేశ్ అవతరణ అని, పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జవ్వాజి రామమోహనరావు, నోముల వెంకట రమణ, బచ్చు వెంకటేశ్వర్లు ఉరఫ్ కొండలు, దివ్వెల శ్రీనివాసరావు, దేవతి శివ ప్రసాద్, కంబాల వెంకటేశ్వర్లు, కటకం రామకృష్ణ, కోమటినేని శ్రీనివాసరావు, రాంబో బుడె, పోట్ల ఆంజనేయులు, జింకా లోకేశ్వరారావు పాల్గొన్నారు.



**వైయస్సార్సీపీ ఆధ్వర్యంలో....**

భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణభూతుడైనవాడు,మహాత్మా గాంధీ బోధించిన సత్యము, అహింస, హరిజనోద్ధరణ అనే ఆశయాల కొరకు జీవితాంతం కృషిచేసిన మహనీయుడు...పొట్టి శ్రీరాములని వైయస్సార్ సిపి నాయకులు కొనియాడారు. శుక్రవారం పొట్టి శ్రీరాములు వర్ధంతిని పురస్కరించుకొని వైఎస్ఆర్సిపి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు. ముందుగా పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కలాం చేయూత కార్యక్రమం భాగంగా వెలుగూరి శరత్ ఆధ్వర్యంలో చిరు వ్యాపారస్తునికి నాలుగు చక్రాల తోపుడు బండిని అందించారు. కార్యక్రమంలో నాయకులు చల్లంచర్ల సాంబశివరావు, పట్టణ పార్టీ అధ్యక్షులు సహారా మౌలాలి, ఏఎంసీ చైర్మన్ బాబురావు, పల్నాడు జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు అచ్యుత శివప్రసాద్, కలాం చేయూత కమిటీ సభ్యులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

**జై భీమ్ రావు భారత్ పార్టీ ఆధ్వర్యంలో.....**

తెలుగు వారి ఆత్మగౌరవం కోసం తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా త్యాగం చేసి మహనీయుడు పొట్టి శ్రీరాములు అని జై భీమ్ రావు భారత్ పార్టీ(జేబీపీ) పల్నాడు జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్ పేర్కొన్నారు. పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా శుక్రవారం సత్తెనపల్లి తాలూకా, గాంధీ బొమ్మల సెంటర్లో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అనంతరం తాలూకా, గాంధీ బొమ్మల సెంటర్లో పొట్టి శ్రీరాములు విగ్రహానికి పలువురు పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మాతంగి సుధాకర్ రావు, నాయకులు మహంకాళి వెంకట్రావు, వర్ల వెంకటేశ్వర్లు నందిగం గురవయ్య, చిట్టిబాబు, మేకల నీలయ్య, బొక్క భాస్కరరావు, మహంకాళి సాయికుమార్, జడ కమల్ కుమార్, మాలపాటి దేవరాజ్, దాసరి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములు కు నివాళులర్పించిన ఎమ్మెల్యే కాసు



పిడుగురాళ్ల టౌన్, మేజర్‌న్యూస్: అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతిని పురస్కరించుకొని స్థానిక శాసనసభ్యులు కాసు మహేష్ రెడ్డి ఘనంగా నివాళులు అర్పించారు. పిడుగురాళ్ల పట్టణంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పొట్టి శ్రీరాములు వర్ధంతి వేడుక కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అలాగే మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు ప్రాణ త్యాగం వల్ల ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందని అన్నారు ఆయన త్యాగఫలమే నేడు మనం అనుభవిస్తున్నామని మహానుభావుల ఆశయాలను కొనసాగించాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షుడు చింతా రామారావు, గురువా చారి,జే శ్రీనివాసరావు, ముడాల వెంకటేశ్వర రెడ్డి, చల్లా పిచ్చిరెడ్డి, ఎంపీపీ, పార్టీ నాయకులు,కార్యకర్తలు,నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములు ఆశయాలను కొనసాగించాలి: యరపతినేని



పిడుగురాళ్ల టౌన్, మేజర్‌న్యూస్: పొట్టి శ్రీరాములు ఆశయాలను కొనసాగించాలని మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు పిడుగురాళ్ల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో ఏర్పాటు చేసిన పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగ ఫలాలను నేడు మనం అనుభవిస్తున్నామని ఆయన ఆశయాలను కొనసాగించాలని కోరారు. మహనీయులను స్మరించుకోవడం మన విధి అన్నారు. ఈ కార్యక్రమంలో తురక వీరస్వామి, సయ్యద్ అమీర్ అలీ, కనిగిరి శ్రీను, పాండురంగ శ్రీను, గండికోట వెంకటేశ్వర్లు, మాజీ యార్డ్ డైరెక్టర్ వల్లంపట్ల నాగేశ్వరరావు, భవిరిశెట్టి రాజా, కె రామకృష్ణ, నిర్మల శ్రీను, సత్యం, నడికుడి వెంకటేశ్వర్లు, కె రామకృష్ణ, బిజిలి వెంకట్రావు, ఏలూరు ఆంజనేయులు పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# పొట్టిశ్రీరాములు స్మారక చిహ్నాలు ఏర్పాటుకు కృషి చేస్తా : మల్లెల రాజేష్ నాయుడు

చిలకలూరిపేట,మేజర్‌న్యూస్: నియోజకవర్గంలో పొట్టి శ్రీరాములు స్మారక చిహ్నాలు ఏర్పాటుకు కృషి చేయనున్నట్టు వైసిపి నియోజకవర్గ సమన్వయ కర్త మల్లెల రాజేష్ నాయుడు అన్నారు. శుక్రవారం ఆయన పార్టీ కార్యాలయంలో నిర్వహించిన అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి కార్యక్రమాలలో పాల్గొని మాట్లాడారు. తెలుగు ప్రజల ఆత్మగౌరవ నినాద స్వరం అమరజీవి పొట్టి శ్రీరాములు అని... ప్రతి నియోజకవర్గంలో పొట్టి శ్రీరాములు స్మారక చిహ్నాలు ఏర్పాటు చేసే దిశగా కృషి చేస్తానని మల్లెల రాజేష్ నాయుడు అన్నారు. స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం పొట్టి శ్రీరాములు వర్ధంతి నిర్వహించారు. పార్టీ నాయకులు కార్యకర్తలు శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజేష్ నాయుడు ప్రసంగం కొనసాగిస్తూ పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగం వల్లనే ఆంధ్రరాష్ట్రం ఏర్పడిందని చెప్పారు. ఆయన ఏకంగా 58 రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్ష చేసి తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయారని ఆవేదన వ్యక్తంచేశారు. తెలుగువారి కష్టాలు తీర్చడానికే



ఆయన ఆమరణ నిరాహార దీక్ష చేశారని చెప్పారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినా... తెలుగు ప్రజలకు సొంతంగా రాష్ట్రం, ప్రభుత్వం లేకపోవడంతో అప్పట్లో ఎన్నో ఇబ్బందులు పడుతుం దేవారని, ఆంధ్రులకు అడుగడుగునా అవమానాలు ఎదురవుతూనే ఉండేవని పేర్కొన్నారు. ఈ అస్పృశ్యతను రూపుమాపడానికే పొట్టి శ్రీరాములు ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం అహింసాయుత ఉద్యమానికి నడుం బిగించారని చెప్పారు. కేవలం శ్రీరాములు గారి వల్లనే మన దేశంలో భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పాటయ్యాయని తెలిపారు. వైయస్సార్సీపి నియోజకవర్గ బూత్ కన్వీనర్ యువ నేత విడదల వేణుగోపీనాథ్, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫానీ,వైస్ చైర్మన్ వలేటి వెంకటేశ్వరరావు,కొలిశెట్టి శ్రీనివాసరావు, మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ దరియావలి,నాదెండ్ల జడ్పిటిసి కాట్రగడ్డ మస్తాన్రావు,మురికిపూడి సొసైటీ అధ్యక్షులు ఆరుమళ్ల వెంకట శివ పట్టణ పార్టీ అధ్యక్షులు తలహాఖాన్,విడదల కమలేంద్ర, పొట్టి శ్రీరాములు మాస్టారు , పోలిశెట్టి మస్తాన్ రావు , తులాబంధుల మణి, దరియావలి, రావికింది సాంబశివరావు, పెన్నా సాంబశివరావు, దానం నాగేశ్వరరావు, సామా శ్రీను, పొట్టి బదరీనాథ్,బక్షు మేస్త్రి,నాయుడు వాసు , మున్సిపల్ కౌన్సిలర్లు కోట్యానాయక్, విల్సన్, ఎడ్ల ఇందిరా, మీరాభి, అన్నపరెడ్డి శ్రీలక్ష్మి, పుల్లగూర అనూరాధా, రమణీబాయి, కరిముల్లా, యూసుఫ్ వలి, చెమిటిగంటి పార్వతీదేవి , కొచ్చర్ల కిషోర్ , తోట సురేష్, యాదాల సుజాత, తాళ్ల అంజిరెడ్డి ,జమీల, బిట్ర రాజేంద్ర,మర్దు,మైలా రాజేష్, గుంజి వీరాంజనేయులు, అల్లడి, రవికుమార్, మంగు ఏడుకొండలు , పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రసవత్తర కోడిపోరు

(మొదటి పేజీ తరువాయి)

నాగమ్మ పందెపు కోడి శివంగి దేగను, మండల వైసీపీ నాయకులు కొంగర సుబ్రహ్మణ్యం చేతబట్టుకొని సాంప్రదాయ ప్రకారం కోడిపందలను నిర్వహించారు. పందెంలో బ్రహ్మనాయుడు కోడి (చిట్టిమల్లు) రెండు సార్లు విజయం సాధిస్తుంది మూడవ సారి ఎవరు గెలిస్తే వారు రాజ్యాం వదిలి వెళ్లాలని అలనాడు బ్రహ్మనాయుడు ని నాయకురాలు నాగమ్మ రెచ్చగొడుతుంది దింతో మూడవ సారి కోడిపందాలకు పల్నాటి బ్రహ్మనాయుడు సిద్ధం అవుతాడు ఈ మేరకు నాయకురాలు నాగమ్మ కుట్రలు కుతంత్రాలతో, నాగమ్మ కోడి అయినా శివంగి దేగ విజయాన్ని సాధిస్తుంది. దింతో బ్రహ్మనాయుడు రాజ్యాన్ని వదిలి అరణ్యవాసానికి వెళ్లినట్లు చరిత్ర చెపుతుంది. ఈ కోడిపంద్యాలు ఎంతో రసవ్రత్తంగా కొనసాగాయి. కోడిపందేల ఘట్టాన్ని తిలకించేందుకు వైయస్సార్సీపీ నాయకులు కే. చలమారెడ్డి, వినుకొండ మాజీ ఎమ్మెల్యే మక్కెన. మల్లికార్జునరావు, వీరాచారావాంతులు, ప్రజలు అధికసంఖ్యలో పాల్గొన్నారు. కోడిపందేలను పీఠాధిపతి తరుణ్ చెన్నకేశవ అయ్యగారు నిర్వహించారు. ఈ సందర్భంగా మాచర్ల ఎమ్మెల్యే ప్రభుత్వవిప్ పిన్నెల్లి. రామకృష్ణరెడ్డి మాట్లాడుతూ పల్నాటి చరిత్ర చిహ్నాలను కాపాడుకొని పల్నాటి చరిత్రను దేశం నలుమూలలకు విస్తరింపచేసే విధంగా కృషి చేయవలసిన బాధ్యత పల్నాడు ప్రాంత ప్రజల పై ఉందని అయన అన్నారు. సుమరు 900 సంవత్సరాలు గా పల్నాటి వీరాచారా ఉత్సవాలు నిరాటకంగా కొనసాగుతున్నాయని అయన అన్నారు. వీరాచారావాంతులు వారి ఆచారాన్ని పోగొట్టుకోకుండా వీరాచారాపీఠం నిలబెట్టేందుకు సాంప్రదయబద్దంగా ఉత్సవాలు కొనసాగుతాయని అని అయన అన్నారు. వీర్ల దేవాలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తాను అని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్బంగా పల్నాటి కథను వీరాచారవంతులు గాధ రూపంలో తెలియజేసారు. మొదటిగా కారంపూడి చేరుకున్న ఎమ్మెల్యే పిన్నెల్లి. రామకృష్ణరెడ్డి ముందుగా బస్ స్టాండ్ సెంటర్ లో కాపు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వంగవీటి మోహనరంగ విగ్రహఆవిష్కరణలో పాల్గొని అనంతరం వీర్ల దేవాలయం చేరుకొని దేవాలయంలో పూజలు నిర్వహించి కోడిపోరులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పల్నాడు వీరచార పీఠం నిర్వాహకులు బొగ్గవరపు. విజయ్ కుమార్, ఎంపిపి మేకల. శారదశ్రీనివాసరెడ్డి, సర్పంచ్ రామావత్. ప్రమీలబాయి తేజానాయక్, వైసీపీ నాయకులు చిలుకూరి. చంద్రశేఖర్ రెడ్డి, పాతూరి. రామిరెడ్డి, కొమ్ము. చంద్రశేఖర్, షేక్. అక్బర్, జడ్పీటీసీ షఫీ, వైస్ ఎంపిపి బొమ్మిన. సావిత్రి అల్లయ్య, కోమెర. పిచ్చయ్య, సొసైటీ చైర్మన్ కొమ్మిరెడ్డి నల్లా. గురువారెడ్డి, మాజీ ఎంపిపి పంగులూరి. వెంకటనరసయ్య, కోరే. సత్యం, మైనారిటీ నాయకులు ఇమామ్ తదితరులు పాల్గొన్నారు.

# మార్పు తథ్యం..!!

(మొదటి పేజీ తరువాయి)

కాపు వర్గానికి చెందన రాజేష్ నాయుడుకు ఇన్‌చార్జి బాధ్యతలు అప్పజెప్పిన నేపథ్యంలో అక్కడ సిటింగ్ ఎమ్మెల్యే, మంత్రి విడదల రజినిని గుంటూరు 2 కు పంపించిన విషయం విధితమే. ఈనేపథ్యంలో పల్నాడు జిల్లాకు సంబంధించి మరో రెండు నియోజకవర్గాలలో మార్పుకు శ్రీకారం చుట్టినట్లు సమాచారం. అందుతోంది. ముఖ్యంగా ఉమ్మడి 13 జిల్లాలో రాజకీయ చైతన్యం ఎక్కువగా ఉన్న గుంటూరు జిల్లాలో తొలి విడత మార్పునకు శ్రీకారం చుట్టిన చుట్టిన జగన్ అనేక వ్యూహాత్మక నిర్ణయాలు తీసుకుంటున్నఆరు. ఉమ్మడి గుంటూరు జిల్లా టిడిపికి కంచుకోటగా ఉండేది.కమ్మ సామాజిక వర్గం చెప్పుచేతల్లో ఎక్కవగా ఉన్న గుంటూరును తమ వైపుకు తిప్పుకునే లక్ష్యంలో భాగంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఎవ్వరికి అంతు పట్టని విధంగా నిర్ణయాలు తీసుకుంటున్నారు.అదే విధంగా మంత్రి విడదల రజినిని కూడా చిలకలూరిపేట నుంచి తప్పించారంటే గెలుపే ప్రాతిపధికగా అధినేత నిర్ణయాలు తీసుకుంటున్నారన్న సంకేతాన్ని అందరికి ఇచ్చినట్లుగా భావిస్తున్నారు.

**సామాజిక కోణంలోనే కూర్పు:**

రానున్న ఎన్నికలను ప్రతిష్టాత్మాకంగా తీసుకుంటున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి సామాజిక కోణంలో అభ్యర్థులును మార్చుతున్నట్లు తెలుస్తోంది.చిలకలూరిపేట నియోజకవర్గంను కాపులకు కేటాయించిన విషయం విధితమే. అదే విధంగా సత్తెనపల్లి నియోజకవర్గంను కమ్మ సామాజిక వర్గంకు కేటాయిస్తే ఎలా ఉంటుందన్న కోణంలో యోచన చేస్తున్నట్లు తెలుస్తోంది.చిలకలూరిపేట కాపు సామాజిక వర్గం,సత్తెనపల్లి కమ్మ సామాజిక వర్గం,పెదకూరపాడు సెగ్మెంటుపై ఎవరిని వేయాలన్న దానిపై తర్జన భర్జన జరుగతున్నట్లు తెలుస్తోంది.ఇదిలావుండగా, నర్సరావుపేట, గురజాల, మాచర్ల నియోజకవర్గాలలో సిటింగు లందరు రెడ్డి సామాజిక వర్గంకు చెందిన వారు. వినుకొండ కమ్మ సామాజిక వర్గంకు చెందిన బొల్లా బ్రహ్మనాయిడు సిటింగ్ ఎమ్మెల్యే ఉన్నాడు. సామాజిక సమీకరణం బట్టి చూస్తే బొల్లా బ్రహ్మనాయుడును కదిలించే అవకాశం కనిపించడంలేదు. మారిస్తే నర్సరావుపేట,గురజాల ,సత్తెనపల్లి మార్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.

**ఈ నెల చివరి వారంలోపుగా ఫైనల్ లిస్టు:**

ఉమ్మడి గుంటూరు జిల్లాకు సంబంధించిన ఫైనల్ లిస్టు ఈ నెల చివరి వారంలో పూర్తి అయ్యే సూచనటు ఉన్నట్లు సమాచారం.ఉమ్మడి గుంటూరు జిల్లాలో 17 నియోజవకర్గఆలు ఉంటే వాటిలో పల్నాడు జిల్లాలో 7 నియోజక వర్గాలలో చిలకలూరిపేట మినహా ఏవి కొలిక్కి రాలేదు. నర్సరావుపేటకు సంబంధించి శుక్రవారం అక్కడి నేతలను పిలిచి మాట్లాడినట్లు సమాచారం. అదే విధంగా గురజాల,పెదకూరపాడు, సత్తెనపల్లికూడా అధిష్టానం యోచన చేస్తున్నట్లు తెలుస్తోంది.

# సౌకర్యాలు కల్పించకుండా ఫ్రూట్ మార్కెట్ తరలిస్తే ఊరుకోం

- దాచేపల్లి తోపుడుబండ్ల కార్మికుల సంఘం
- వచ్చే మంగళవారం లోపు ప్రభుత్వం వెనక్కు తగ్గకపోతే ఉద్యమిస్తామని హెచ్చరిక



**దాచేపల్లి, మేజర్ న్యూస్:** మౌలిక సదుపాయాలు కల్పించకుండా ఫ్రూట్ మార్కెట్ ను తరలించడం దారుణమని దాచేపల్లి తోపుడుబండ్ల వ్యాపారులు వ్యాఖ్యానించారు. శుక్రవారం దాచేపల్లి సమావేశమైన కార్మికులు అనేక సంవత్సరాలుగా కోట్ల బజార్లో పూలు, పండ్లు బండ్ల మీద అమ్ముకుంటున్న చిరు వ్యాపారులను దౌర్జన్యంగా పోలీసువారి సహాయంతో నాగులేరూ పక్కకు బలవంతంగా తరలించారన్నారు. ప్రతిఘటించ దానికి ప్రయత్నించిన కార్మికులను కొట్టడం మరియు పోలీస్ స్టేషన్కు తరలించడం జరిగిందన్నారు. ఇది చాలా అప్రజాస్వామ్య చర్య అని అన్నారు. తర్వాత రోజు దాచేపల్లికి వచ్చిన స్థానిక శాసనసభ్యులు గారికి వినతిపత్రం ఇవ్వగా కుదరదని సమాధానం ఇవ్వడం జరిగింది. ఇదే విషయమై ఈరోజు సమావేశం ఏర్పరచుకున్న తోపుడుబండ్ల కార్మికులు ఎటువంటి సదుపాయాలు కల్పించకుండా తమను దుర్గంధం వెదజల్లే నాగులేరు పక్కకు వెళ్లడం దుర్మార్గమైన చర్యని అన్నారు. శాసనసభ్యులు గారు దాచేపల్లికి మణిహారం అంటున్నారు కదా కావాలంటే అక్కడ ఒక రెండు గంటలు అక్కడ కూర్చొని ఆ మణిహారాన్ని పరిశీలించాల్సిందిగా కోరారు. దాచేపల్లి బస్టాండ్ లో కనీసం మరుగుదొడ్డి కూడా లేదని బస్సు దిగిన ప్రయాణికులు అందరూ కూడా నాగులేరు పక్కనే మూత్రం విసర్జిస్తారని అలాగే ప్రతిరోజు ఉదయం నుండి సాయంత్రం వరకు వందల మంది అక్కడ మల విసర్జన చేస్తారని అన్నారు. ఇటువంటి అపరిశుభ్రమైన దుర్గంధం వెదజల్లే ప్రదేశంలో రోజుకి 14 గంటలు కార్మికులు నించోని వ్యాపారం చేస్తే వారి ఆరోగ్యాలు దెబ్బ తినడంతో పాటు ప్రజలు కూడా పండ్లు కొనరని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా ఈ చర్య పై వెనక్కి తగ్గి పూర్తి సౌకర్యాలు కల్పించిన తదుపరి మాత్రమే కార్మికులను తరలించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తమ డిమాండ్లు నెరవేర్చకపోతే వచ్చే మంగళవారం నుండి దాచేపల్లి మండలంలో ఎక్కడ కూడా పండ్ల వ్యాపారం జరక్కుండా బంద్ ప్రకటించి నిరసన వ్యక్తం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా మస్తాన్ మరియు కొప్పుల కృష్ణయ్య గారిని ఎన్నుకోవడం జరిగింది

# పేద ప్రజలకు అండ వైస్సార్సీపీ జెండా



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు వైస్సార్సీపీ జెండా అండగా ఉందని ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు పనిచేస్తున్నారని నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. నరసరావుపేట పట్టణంలోని 11 & 13వ వార్డు అనగా ప్రకాష్ నగర్ లో "వై ఏపీ నీడ్స్ జగన్" కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం స్థానిక వార్డు నాయకులతో కలిసి వార్డు అభివృద్ధి డిస్ప్లే బోర్డును ఆవిష్కరించి అనంతరం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ వార్డులోని 60Ft రోడ్డు, రిక్షా సెంటర్, రిజిస్టర్ ఆఫీస్, ఆంధ్ర బ్యాంక్, పోస్ట్ ఆఫీస్, స్వామి స్కూల్ ఎదురు, బ్లైండ్ స్కూల్, డీఎస్పీ బంగ్లా పరిసర ప్రాంతాల పరిధిలో 24.05 కోట్ల రూపాయలతో సంక్షేమం అభివృద్ధి చేసాం అని తెలిపారు. అదేవిధంగా జగన్మోహన్ రెడ్డి గారు ముఖ్యమంత్రి అయినప్పటి నుంచి నేటి వరకు కుల, మత పార్టీలు చూడకుండా ప్రతి ఇంట సంక్షేమ పథకాలను అందించారని చెప్పారు. జగన్ ముఖ్యమంత్రిగా కొనసాగితేనే సంక్షేమ కార్యక్రమాలు కొనసాగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, వార్డు ఇన్చార్జిలు, పెద్ద ఎత్తున వార్డు మహిళలు, సచివాలయ సిబ్బంది, వాలెంటీర్లు, సచివాలయ కన్వీనర్ లు, సచివాలయ గృహసారథులు తదితరులు పాల్గొన్నారు.

# దాచేపల్లిలో కోత ప్రయోగాలు



**దాచేపల్లి, మేజర్ న్యూస్ :** దాచేపల్లి మండలంలోని దాచేపల్లి, నడికుడి మరియు గామాలపాడు గ్రామాలలో శుక్రవారం వరి పంటలో పంట కోత ప్రయోగాలు చేయడం జరిగినది. ఈ పంట కోత ప్రయోగం ద్వారా వరిలో ఒక పంట కాలానికి ఎంత దిగుబడి వస్తుందో రైతులకు తెలియజేయటానికి ఈ యొక్క పంట కోత ప్రయోగాలు నిర్వహించడం జరుగుతుంది. ఈ పంట కోత ప్రయోగాల్లో భాగంగా 5లి5 చదరపు మీటర్లలో వరి పంటను కోసి దిగుబడిని అంచనా వేయడం జరిగినది ...దాచేపల్లిలో సుమారుగా 35 బస్తాలు,నడికుడి మరియు గామాలపాడు గ్రామాల్లో 37-40 బస్తాల ధాన్యం దిగుబడిగా వస్తుందని అంచనా వేయటం జరిగినది. ఈ పంట కోత ప్రయోగాల సూపర్వైజింగ్ ఆఫీసర్స్ గా మండల వ్యవసాయ అధికారిని డి.పాప కుమారి గారు మరియు డి.వై.యస్.వో గారు, ఏ యస్వో గారు మరియు వి ఏ ఏ ,వి హెచ్ ఏ లు ,రైతులు పాల్గొన్నారు.

## పార్టీ కార్యకర్త ఇరుముడి కార్యక్రమంలో

# యువ నేత డాక్టర్ కోడెల శివరాం

**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ కార్యకర్త ఇరుముడి కార్యక్రమంలో సత్తెనపల్లి తెలుగు దేశం పార్టీ నియోజకవర్గ నాయకులు, యువనేత డాక్టర్ కోడెల శివరామ్ ముఖ్య అతిధి గా పాల్గున్నారు. నియోజకవర్గంలోని ముప్పాళ్ళ మండలం దమ్మాలపాడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ క్రియాశీలక కార్యకర్త పాతూరి బ్రహ్మయ్య ఇరుముడి కార్యక్రమం గురువారం అంగరంగ వైభవంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన యువనేత డాక్టర్ కోడెల శివరామ్ అయ్యప్ప స్వామి ప్రత్యేక పూజ లో పాల్గొని రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కోడెల వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, కోడెల అభిమానులు పాల్గొన్నారు.



# వైకాపా నావకు చిల్లు పడింది.. బయటపడే పరిస్థితి లేదు : చంద్రబాబు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

"వైకాపా నావకు చిల్లు పడింది.. బయటపడే పరిస్థితి లేదు. దూకి పారిపోతే ప్రాణాలు కాపాడుకుంటారు.. లేకపోతే కొట్టుకుపోతారు. ఇప్పటికే ఆ పార్టీలో ప్రకంపనలు మొదలయ్యాయి" అని తెదేపా అధినేత చంద్రబాబువ్యాఖ్యానించారు. వైకాపా ఎమ్మెల్యేలు మేక పాటి చంద్రశేఖర్‌రెడ్డి, తాడికొండ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి తదితరులు తెదేపాలో చేరిన సందర్భంగా మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు. "రాష్ట్రంలో ప్రమాద ఘంటికలు మోగుతున్నాయి. జనవరి, ఫిబ్రవరిలో సైకిల్ స్పీడ్ మరింత పెరుగుతుంది.. ఫ్యాన్ తిరగడం ఆగిపోతుంది. వారితో విభేదించారనే నెపంతో ఎంపీ రఘురామకృష్ణరాజును పోలీసు కస్టడీలో టార్చర్ చేశారు. ఇదేనా ప్రజాస్వామ్యం? జగన్ అన్ని సంప్రదాయాలను సర్వనాశనం చేశారు. వైకాపాలో 11 మంది ఇన్‌ఛార్జిలను మార్చారు. 151 మందిని మార్చినా రాష్ట్రంలో వైకాపా గెలిచే పరిస్థితి లేదు.మాట్లాడే స్వేచ్ఛ లేనప్పుడు ఇదేం ప్రజాస్వామ్యం. రాష్ట్రంలో నియంతపాలన కొనసాగుతోంది. ఎవరూ ధైర్యంగా మాట్లాడే పరిస్థితి లేదు. వెనుకబడిన వర్గాలను బలపరిస్తేనే సామాజిక న్యాయం. కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హోదా తెస్తామన్నారు.

## వైఎస్సార్సీపీలో చేరిన ఊటుకూరు టీడీపీ కార్యకర్తలు



పెదకూరపాడు, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి జగనన్న హయాంలో పేదలకు జరుగుతున్న మంచి చూసి ప్రతిపక్షాల నాయకులు కూడా వైఎస్సార్సీపీలో చేరుతున్నారు. క్రోసూరు మండలం ఊటుకూరులో టీడీపీకి చెందిన 10 కుటుంబాల వారు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సమక్షంలో వైఎస్సార్సీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఎమ్మెల్యే నంబూరు శంకరరావు స్వయంగా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రజలకు మేలు చేస్తున్న ప్రభుత్వ పనితీరుతోనే పార్టీలో చేరికలు పెరిగాయని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గంలో వైఎస్సార్సీపీ జెండా ఎగరడానికి కృషి చేయాలని సూచించారు. పార్టీలో చేరిన వారిలో బంకా శామ్యూల్, మేదర సుభాని,మేదర ఏషియా,మేదర యాకోబు,మేదర నాగయ్య, జెర్రిపోతు బేబి తదితరులున్నారు.

## వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ప్రారంభం



దుర్గి, మేజర్‌న్యూస్: భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర శుక్రవారం దుర్గి మండలంలోని జంగమహేశ్వరపాడు,కాకిరాల గ్రామాల్లో ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రారంభమైంది.ఈమండలంలో డిశంబర్ 15 నుండి 21వ తేది వరకు జరుపుటకు ప్రణాళికలను రూపొందించారు.ఇన్చార్జీ యంపీడిఓ.గుప్తా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను అర్హులైన ప్రతి పేదలకు చేరువ చేయాలనే సంకల్పమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరూ ఈపథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు .మాచర్ల నియోజకవర్గ కన్వీనర్ గుమ్మడి నాసరయ్య ఈకార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు అవగహన కల్పించాలనే సదుద్దేశంతో మన పియం నరేంద్ర మోడీ ఈనిర్ణయం తీసుకోవడం అభినందనీయమన్నారు. తొలుత స్వాతంత్ర్య సమర యోధులు వల్లభాయ్ పటేల్ ,అమరజీవి పొట్టి శ్రీరాముల వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.ఈకార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు వెలిదండి శ్రీనివాసరావు,రాష్ట్రనాయకులుజక్కా సీతారామయ్య ప్రభుత్వ అధికారులు,సచివాలయం ఉద్యోగులు డాక్టర్లు ఆరోగ్య సిబ్బంది.గ్రామ సచివాలయ సెక్రటరీలు అంగన్వాడీ, ఆశావర్కులు,గ్యాస్ సిబ్బంది,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# 2024 వైసీపీ గెలుపే లక్ష్యంతో పనిచేస్తుంది: మల్లెల




చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: మనందరి లక్ష్యం 2024 సార్వత్రిక ఎన్నికలు. వైఎస్సార్సీపీ ఘన విజయం దిశగా నాయకులు కార్యకర్తలు పనిచేయాలి... చిలకలూరిపేట నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి తిరుగులేదని నిరూపించాలని నియోజకవర్గ పార్టీ సమన్వయకర్త మల్లెల రాజేష్ నాయుడు పిలుపునిచ్చారు. చిలకలూరిపేట మున్సిపల్ కౌన్సిలర్లు పార్టీ ముఖ్య నాయకులతో వారు శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లెల రాజేష్ నాయుడు మాట్లాడుతూ.... ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి , మంత్రి విడుదల రజనీ నాపై నమ్మకం ఉంచి నియోజకవర్గ సమన్వయకర్త గా నియమించడం బాధ్యతగా భావిస్తున్నానని పేర్కొన్నారు. నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని... పార్టీ కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికి సముచిత న్యాయం కల్పిస్తానని హామీ ఇచ్చారు. పట్టణంలో సమస్యలన్నీ యుద్ధ ప్రాతిపదికన పరిష్కరిస్తానని.. ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో జరిగిన అన్యాయాలు,అరాచకాలు, అక్రమాలు ఇంటింటికి తెలియజేయాల్సిన బాధ్యత నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్లు,నాయకులు తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను రాజేష్ నాయుడు గారు పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు.వైయస్సార్సీపి నియోజకవర్గ బూత్ కన్వీనర్ విడదల వేణుగోపీనాథ్,మున్సిపల్ చైర్మన్ షేక్ రఫానీ,వైస్ చైర్మన్ వలేటి వెంకటేశ్వరరావు,కొలిశెట్టి శ్రీనివాసరావు,మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ దరియావలి,పట్టణ పార్టీ అధ్యక్షులు తలహాఖాన్,విడదల కమలేంద్ర,పోలిశెట్టి మస్తాన్ రావు , మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షులు బేరింగ్ మౌలాలి,సాపా సైదావలి, నాయుడు వాసు,సుభాని మున్సిపల్ కౌన్సిలర్లు కోట్యానాయక్, విల్సన్, ఎడ్ల ఇందిరా, మీరాభి, అన్నపరెడ్డి శ్రీలక్ష్మి, పుల్లగూర అనూరాధా, రమణీబాయి, కరిముల్లా, యూసుఫ్ వలి, జమీల,చెమిటిగంటి పార్వతీదేవి , మస్తాన్ వలి , బిట్రా రాజేంద్ర, కొచ్చర్ల కిషోర్ ,తోట సురేష్, యాదాల సుజాత, తాళ్ల అంజిరెడ్డి ,మర్దు, బక్షు మేస్త్రి, రామిశెట్టి శివప్రసాద్, యడ్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# హోమగుండం స్థలాన్ని ఆక్రమించడం దుర్మార్గమన్న యరపతినేని



పిడుగురాళ్ల రూరల్, మేజర్‌న్యూస్: మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు నిన్న పట్టణంలో సంచలనం రేకెత్తించిన పీర్ల చావిడి దగ్గర హోమగుండం స్థలం అక్రమణకు గురిచేసి రోడ్డు వేయడానికి ప్రయత్నించిన మున్సిపల్ అధికారులను అడ్డుకున్న ముస్లిం సోదరులకు మద్దతుగా ఆ స్థలాన్ని పరిశీలించి,ముస్లిం సోదరులకు మద్దతుగా సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో పురాతన కాలం 100 సంవత్సరాల నుండి కూడా ముస్లిం సోదరులు మొహరం పండుగ జరుపుకుంటూ ఇక్కడ ఈ స్థలంలో మొహరం నెలలో పది రోజులపాటు హోమగుండం ఏర్పాటు చేసుకుని పండుగ జరుపుకునే ఆచారం కొనసాగి స్తున్నారు. ఈ మొహరం పండుగను పార్టీలకతీ తంగా హిందూ,ముస్లిం సోదరులందరూ కలిసి చేసుకునే పండగ. ఇటువంటి సున్నితమైన స్థలాన్ని కొంత మంది వైసీపీ నాయకుల ప్రోత్బలంతో ఆక్రమిం చుకోవాలని చూడటం దుర్మార్గం. నియోజక˘వర్గంలో, పట్టణంలో ఎన్నో స్థలాలు,వేల ఎకరాలు, ప్రభుత్వ ఆస్తులు ఆక్రమించుకున్నా కూడా ఇంకా చాలవన్నట్టు ఇలాంటి సున్నితమైన ముస్లింలు, హిందువులు సాంప్రదాయంగా చేసుకునే మొహరం పండుగ సంబంధించిన సున్నితమైన స్థలాన్ని కూడా ఆక్రమించుకోవాలని చూడటం మరీ దుర్మార్గం.పట్టణంలో చూసుకుంటే టిడిపి హయాంలోనే అన్ని రోడ్లు నిర్మించడం జరిగింది. పట్టణంలో ఇంకా కొన్ని రోడ్లు వేయాల్సి ఉన్నాయి.అలాంటి రోడ్లు నిర్మించకుండా ఎక్కడో మూలనున్న ఇలాంటి సున్నితమైన స్థలంలోనే రోడ్డు ఏర్పాటు చేయాలని కౌన్సిల్లో తీర్మానం పెట్టి నిర్మించాలనుకోవడం చూస్తుంటే,వైసీపీ నాయకుల ఆక్రమణలకు అంతు లేకుండా పోతుందని అర్థమవుతుంది. మున్సిపల్ అధికారులు వెంటనే కౌన్సిల్లో తీర్మానా న్ని రద్దు చేసి ఈ స్థలాన్ని యధాతదంగా ఉంచి ముస్లింలు, హిందువులు సాంప్రదాయంగా జరుపుకునే మొహరం పండుగ హోమ గుండాన్ని కొనసాగేటట్లు చేయాల్సిన బాధ్యత పార్టీలకతీతంగా అందరిపైన ఉందని తెలియజేస్తూ అలాకాకుండా కబ్జా చేయాలని చూస్తే మాత్రం పార్టీ తరఫున పోరాటం చేయడానికి,ఈ స్థలాన్ని కాపాడటానికి ముందుంటామని యరపతినేని శ్రీనివాసరావు తెలియజేశారు.ఇటువంటి సున్నితమైన అంశంలో తల దూర్చిన మున్సిపల్ అధికారులు కూడా మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో యరపతినేని శ్రీనివాసరావుతో పాటు రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షుడు షేక్ బాబావలి, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు సయ్యద్ అమీర్ అలీ,పార్టీ ఉపాధ్యక్షులు షేక్ సైదా,పట్టణ మైనార్టీ అధ్యక్షులు మస్తాన్వలి,జనసేన ఖాసీం సైదా,షేక్ ఫరీద్ మేస్త్రి,షేక్ ముజీబ్,సయ్యద్ ఇర్షాద్,షేక్ రజాక్ సోఫీ,డాక్టర్ వలి, అబ్దుల్ ఘని,వాచర్ బుడే,షేక్ ఇమ్రాన్,షేక్ నాగూర్, మోమిన్ సైదా, గోల్డ్ సైదా,పీర్ల చావడి ముజావర్లు ముస్లిం పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.

# సత్తెనపల్లి తాలూకా కోర్టులోని న్యాయదేవత విగ్రహం వద్ద న్యాయవాదుల ఆందోళన




సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: ఏపీ భూహక్కుల చట్టం-27/2023ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ... ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐఏఎల్ ) రాష్ట్ర సమితి పిలుపు మేరకు శుక్రవారం సత్తెనపల్లి తాలూకా కోర్టు ప్రాంగణంలో ఉన్న" న్యాయదేవత విగ్రహం వద్ద" సత్తెనపల్లి బార్ అసోసియేషన్ కు చెందిన న్యాయవాదులు, న్యాయవాద గుమస్తాలు ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ -27/2023ను తక్షణమే రద్దు చేయాలని, ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించాలని, రెవెన్యూ అధికారుల పరిధిలో కాకుండా పాత విధానంసివిల్ కోర్టుల పరిధిలోనే భూ వివాదాలు కేసులు నిర్వహించాలని, పేదల భూములకు రక్షణ లేని ల్యాండ్ టైటిలింగ్ చట్టం అమలు జరిగితే నష్టపోయేది పేద ప్రజలేనని న్యాయవాదులు నినాదాలు చేశారు. ఈకార్యక్రమంలో సత్తెనపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు మారూరి లింగారెడ్డి, ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐఏఎల్ ) రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, నరిశేటి.వేణుగోపాల్, ఐఏఎల్ పల్నాడు జిల్లా ఉపాధ్యక్షుడు కళ్లెం వీర భాస్కర్ రెడ్డి, న్యాయవాదులు, కొల్లా వెంకటేశ్వరరావు, పూజల వెంకట కోట య్య, బి శ్రీనివాస్ బాబు, దివ్వెల శ్రీని వాస్, మూర్తి (ఆర్ జి కే యం), సిహెచ్ బాలకోటయ్య, రాజ వరపు నరసిం హారా వు, ఈ. ఏడుకొం డలు, జూపల్లి శేషయ్య, గుజ్జర్లపూ డి యేసు రత్నం, కూచిపూడి పూర్ణ, పొత్తూరి హరీష్, తవ్వా హరినాథ్, గుర్రం పవన్ కుమార్, కన్నదారి హను మయ్య, పోతు ల. రవికుమార్, రామాం జనేయులు లతో పాటు న్యాయవాద గుమ స్తాలు, పులిబండ్ల వెంకట శివరావు, రత్న ం, పెండెం రాజు, యామర్తి గంగి రాజు, మర్రి సాంబశి వరావు, నాగేంద్ర పాల్గొన్నారు.

## గేరా లింకన్ ని కలిసిన మల్లెల రాజేష్ నాయుడు



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ గేరా లింకన్ ని నియోజకవర్గ వైసిపి ఇన్ ఛార్జి మల్లెల రాజేష్ నాయుడు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సంద ర్భంగా లింకన్ తో రాజేష్ నాయుడు సమావేశమై పలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షులు బేరింగ్ మౌలాలి, బొంతా రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న సీనియర్ జర్నలిస్ట్ మల్లెంశెట్టి




పిడుగురాళ్ల టౌన్, మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర విజయవాడ కార్యాలయంలో ఏపీసీసీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు సమక్షంలో పల్నాడు జిల్లా గురజాల నియోజక వర్గం పిడుగురాళ్ళ పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ మల్లెంశెట్టి లక్ష్మణరావు కాంగ్రెస్ పార్టీలో చేరారు. లక్ష్మణరావుకు కాంగ్రెస్ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించిన రుద్రరాజు కలిసి పని చేద్దాం అని పేర్కొన్నారు. మల్లెంశెట్టి లక్ష్మణరావుతో పాటుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర కో - కన్వీనర్‌గా పని చేసిన కేతావత్ శ్రీనివాసనాయక్ కూడా కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వీరు ఇరువురు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ద్వారానే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా వస్తుందనే విశ్వాసంతో పార్టీలో చేరామని ప్రకటించారు. పార్టీ ఎటువంటి బాధ్యత అప్పగించినా, ఆబాధ్యత నిర్వర్తిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత అసంఘటిత కార్మికఉద్యోగ కాంగ్రెస్‌పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బూదాల జోసెఫ్, గౌస్, రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు తియ్యగూర యలమందారెడ్డి, చిలకలూరిపేట ఇన్చార్జి రాధాకృష్ణ, మార్కాపురం, ఎర్రగొండపాలెం ఇంచార్జిలు సైదా, వెంకటేశ్వరావు, అప్పల నాయుడు, యమ్.డి.గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## వంగవీటి మోహన రంగ విగ్రహావిష్కరణ



కారంపూడి, మేజర్‌న్యూస్: పాపుల ఆరాధ్యనేత, వంగవీటి మోహన రంగా ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు. పలనాటి వీరుల ఉత్సవాలలో భాగంగా 4వరోజు కోడిపోరు కార్యక్రమంలో పాల్గొన్న పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కొమ్మారెడ్డి చలమారెడ్డి పాల్గొన్నారు.

# అంగన్వాడీల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి: మాజీ మంత్రి కన్నా



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: అంగన్వాడీ కార్యకర్తల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని మాజీ మంత్రి, సత్తెనపల్లి టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి కన్నా లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోరుతూ ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్ యూనియన్ ఆధ్వర్యంలో తాలూకా సెంటర్లో మూడు రోజులుగా కొనసాగుతున్న అంగన్వాడీల రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని కన్నా శుక్రవారం సందర్శించి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చమని అంగన్వాడి కార్యకర్తలు కోరుతుంటే వారిని వేధింపులకు గురి చేయడం తగదన్నారు. మూసివేసిన అంగన్వాడి కేంద్రాల తాళాలు పగలగొట్టి తెరిపించడం దుర్మార్గమన్నారు. అధికారంలోకొస్తే తెలంగాణ కంటే ఎక్కువగా వెయ్యి రూపాయలు జీతం ఇస్తానని ఎన్నికల ముందుచెప్పిన హామీని ముఖ్యమంత్రి నెరవేర్చాలన్నారు. అంగన్వాడీల పోరాటానికి తెలుగుదేశం అండగా ఉంటుందన్నారు. రాష్ట్రంలో అందరినీ మోసం చేసినట్లే అంగన్వాడీలను కూడా సీఎం జగన్ మోసం చేశారన్నారు.

టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులగా గుర్తించేందుకు ప్రయత్నిస్తామన్నారు. కన్నాతో పాటు పలువురు టిడిపి నాయకులు దీక్ష శిబిరాన్ని సందర్శించి మద్దతు ప్రకటించారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పిడిఎఫ్ ఎమ్మెల్సీ బాజీ చిత్రపటానికి కన్నా పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సత్తెనపల్లి మున్సిపల్ మాజీ చైర్మన్ ఎల్లినేడి రామస్వామి, మాజీ వైస్- చైర్మన్ ఆతుకూరి నాగేశ్వరరావు, రాష్ట్ర టిడిపి కార్యదర్శి చౌట శ్రీనివాసరావు, సిపిఎం నాయకులు పెండ్యాల మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ వల్లభాయ్ పటేల్, పొట్టి శ్రీరాములుకు నివాళులర్పించిన "దేశం" నాయకులు



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ అవతరణకు తన ప్రాణాలు సైతం పణంగా పెట్టిన మహోన్నత వ్యక్తి పొట్టి శ్రీరాములని, దేశ ఖ్యాతిలో లిఖించబడిన మహోన్నత వ్యక్తులలో వల్లభాయ్ పటేల్ ఒకరని సత్తెనపల్లి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. పొట్టి శ్రీరాములు, వల్లభాయ్ పటేల్ వర్ధంతిని శుక్రవారం కన్నా క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహిం చారు. తొలత శ్రీరాములు పటేల్ చిత్రపటాలకు వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాష్ట్ర టిడిపి కార్యదర్శి చౌట శ్రీనివాసరావు, మున్సిపల్ మాజీ వైస్ -చైర్మన్ ఆతుకూరి నాగేశ్వరరావు, పట్టణ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు కటకం రామకృష్ణ, జానీ బాబు, పల్లపాటి పెద్దిరాజు, నాయకులు అంకాల ప్రభుదాసు, మొక్కపాటి రామచంద్రరావు, కోమటినేని శ్రీనివాసరావు, పొట్ల ఆంజనేయులు, దివ్వెల శ్రీనివాసరావు, కంబాల వెంకటేశ్వరరావు, బత్తుల ఆదినారాయణ, శ్రీనివాసరావు, గన్నమనేని శ్రీనివాసరావు, నోముల వెంకటరమణ, యక్కల సుబ్బారావు, తొరటి వెంకటరావు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సున్నితమైన అంశాన్ని రాజకీయం చేయొద్దన్న ఎమ్మెల్యే కాసు



పిడుగురాళ్ల రూరల్ మేజర్‌న్యూస్: 150 సంవత్సరాలుగా పట్టణంలోని పిల్లల గడ్డలో గల పీర్ల చావడి స్థలాన్ని ఆక్రమించుకోవడానికి కొందరు వ్యక్తులు ప్రయత్నం చేస్తున్నారని,ఇటువంటి సున్నిత మైన అంశాన్ని ప్రతిపక్షాలు రాజకీయం చేయడానికి యత్నిస్తున్నారని ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి దృష్టికి తీసుకొని వెళ్లగా,వెంటనే స్పందించిన మహేష్‌రెడ్డి మున్సిపల్ కమిషనర్‌కి ఫోన్ చేసి ఇటువంటి సున్నిత మైన అంశాల జోలికి వెళ్ళవద్దని అక్కడ ఎటువంటి సీసీ రోడ్డు వేయొద్దని ఆదేశించారు.వెంటనే స్పందించి అప్పటికప్పుడు సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డికి స్థానిక ముస్లిం పెద్దలు కృతజ్ఞతలు తెలిపారు.

# రాష్ట్రం పరిస్థితి చూసి అమరజీవి ఆత్మ క్షోభిస్తూ ఉంటుంది: మాజీ మంత్రి ప్రత్తిపాటి



చిలకలూరిపేట, మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు, జగన్ దుర్మార్గ పాలన చూసి అమరజీవి పొట్టి శ్రీరాములు ఆత్మ క్షోభిస్తూ ఉంటుందని, మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు ఆవేదన వ్యక్తం చేశారు. అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా చిలకలూరిపేట రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఆర్యవైశ్య నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రాణాలు అర్పించి సాధించిన రాష్ట్ర విభజనే విషాదం అనుకుంటే జగన్ ఏలుబడిలో రాష్ట్రం అంతకు మించి అథోగతి పాలైందన్నారు. ఇలాంటి పరిస్థితులో బాధలు పడే రాష్ట్రం కోసమా తాను అంతగా పోరాడింది? ఆమరణ నిరాహార దీక్ష చేసి అసువులు బాసిందని అమరజీవి వాపోతూ ఉండొచ్చని ప్రత్తిపాటి పేర్కొన్నారు. ఆంధ్రరాష్ట్ర అవతరణ కోసం అసువులు బాసిన పొట్టి శ్రీరాములు త్యాగం వెలకట్టలేనిదని.. ఆ మహనీయుడు చూపిన సన్మార్గంలో పయనిస్తూ ప్రతి ఒక్కరూ దేశ సేవలో భాగస్వాములు కావాలని తెలిపారు. స్వాతంత్య్ర సముపార్జనలో, రాష్ట్ర సాధనలో ఆ మహనీయుడి సేవలు చిరస్మరణీయమన్నారు. దేశంలో భాషాప్రయుక్త రాష్ట్రాల కోసం ప్రాణత్యాగం చేసి, ఆంధ్రరాష్ట్ర సాధనకు కారకుడైన పొట్టి శ్రీరాములు జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని కొనియాడారు. తెలుగు మాట్లాడే వారికి ప్రత్యేక రాష్ట్రం కావాలని 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలు సైతం త్యజించిన యోధుడు పొట్టి శ్రీరాములు అని కీర్తించారు. అనంతరం జగన్ రెడ్డి ప్రభుత్వ తీరుపై ప్రత్తిపాటి కీలక వ్యాఖ్యలు చేశారు. ఒక్కఛాన్స్ అన్న జగన్‌ను నమ్మి అధికారం అప్పగిస్తే... అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని అథమ స్థానంలోకి పడేశారు. అప్పుల్లో, నిరుద్యోగంలో, అరాచకాల్లో, అక్రమాల్లో, అప్పుల్లో, మత్తుపదార్థాల వినియోగంలో రాష్ట్రాన్ని నెంబర్-1 చేశారని మండిపడ్డారు. దేశానికి అన్నం పెట్టిన ఆంధ్రా రైతన్న ఇప్పుడు దిక్కులేని పరిస్థితుల్లో ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ప్రత్తిపాటి ఆవేదన వ్యక్తం చేశారు. నాలుగేళ్లుగా న్యాయం కోసం ఉద్యమం చేస్తున్న అమరావతి రైతుల్ని పట్టించుకునే నాథుడే లేకుండా పోయాడని అన్నారు. ఇంత దారుణమైన పరిస్థితుల్లి రాష్ట్రం ఎదుర్కొంటుందని కలలో కూడా ఎవ్వరూ ఊహించి ఉండరని వ్యాఖ్యానించారు. ఈ దుర్మార్గపు పాలనకు అంతం పలికి, కొత్తప్రభుత్వంలో రాష్ట్రాన్ని తిరిగి అభివృద్ధి పథంలో నడిపించడమే అమరజీవికి అర్పించే అసలైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పున్నారు.

## ఎస్సీల హక్కులను కాలరాస్తున్న వైకాపా ప్రభుత్వం: గంటా గోపి



పెదకూరపాడు మేజర్‌న్యూస్ : అమరావతి మండలం లోని లింగాపురం గ్రామంలో పల్నాడు జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గంటా గోపి ఆధ్వర్యంలో యూత్ జోడో బూత్ జో డో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గంటా గోపి మాట్లాడుతూ నేటి ప్రభుత్వం గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చినటువంటి ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ ను నీరుగార్చి వారి ఓట్లతో గద్దెనెక్కి వెన్నుపోటు పొడుస్తున్న జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. వారికి రావలసిన పథకాలను తీసివేస్తూ ఎస్సీలకు మేనమామ అని చెప్పుకునే జగన్మోహన్ రెడ్డికి ఎంత వరకు సమంజసమని విమర్శించారు. ఈ కార్యక్రమం లో యూత్ నాయకులు శివాజీ రామాంజనేయులు వెంకటేశ్వరరావు తిరుపతరావు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుతున్న మాగులూరి భాను ప్రకాష్



పెద్దకూరపాడు, మేజర్‌న్యూస్ : పెదకూరపాడు మండల పరిధిలోని కాశిపాడు గ్రామానికి చెందిన చిన్నంశెట్టి శివాజీ గారికి రెండు సంవత్సరాల వయసున్నకొడుకు మంజునాథ్ గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ విజయవాడ లోని ఆంధ్ర హాస్పిటల్ లో చికిత్స నిమిత్తం చేర్చగా డాక్టర్లు ఆపరేషన్ తప్పనిసరిగా చేయవలసి వస్తుందని తెలపగా చాలా పెద్ద మొత్తంలో ఖర్చు కావటం వలన, ముఖ పరిచయం కూడా లేకపోయినా .. తెలిసిన వారి ద్వారా అమెరికాలో ఉన్న మాగులూరి భాను ప్రకాష్ కు విషయము తెలుపగా చిన్నారి తండ్రీ శివాజీకి గంటల వ్యవధిలో స్పందించి ఉదయం ఫోన్ లో వారితో మాట్లాడి మాగులూరి ఫౌండేషన్ ప్రతినిధి కిరణ్ కుంచనపల్లి ద్వారా గుండె ఆపరేషన్ ఖర్చుల నిమిత్తం 25,000 రూపాయల ఆర్థిక సాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్ర మంలో మాగులూరి ఫౌండేషన్ నిర్వాహకులు మాగు లూరి కృష్ణారావు, తదితర ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగనిరతి అజరామరం



రెంటచింతల, మేజర్‌న్యూస్: ఆంధ్ర రాష్ట్రం కోసం అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం అజరామరమని పలువురు వక్తలు కొనియాడారు.మండల కేంద్రమైన రెంటచింతలలో అమరజీవి పొట్టి శ్రీరాములు 71వ వర్ధంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షుడు, వైఆర్ఎస్ హై స్కూల్ కరస్పాండెంట్ ఏచూరి వెంకటసైదయ్య ఆధ్వర్యంలో స్థానిక రామాలయం సెంటర్లో నిర్వహించిన అమరజీవి వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న పలువురు శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెంకటసైదయ్య దంపతులు వైఆర్ఎస్ హైస్కూల్ లోని ఆయా తరగతుల్లో మెరిట్ మార్కులు సాధించిన విద్యార్థులకు దోమ తెరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల వైకాపా నేత పేర్ల ముత్తయ్య,నాళం బ్రదర్స్,బద్దిగం అప్పిరెడ్డి, గుండా వెంకటేశ్వర్లు,ఆకుల నరసింహారావు, మనిగండ్ల సుబ్బారావు,గుంటక కాశిరెడ్డి,నారాయణపురం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# బొబ్బిలి ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలన్న ప్రజా సంఘాలు



పిడుగురాళ్ల రూరల్, మేజర్‌న్యూస్: పట్టణంలోని ఆర్ అండ్ బి సెంటర్ వద్ద ఏర్పాటుచేసిన అంగన్వాడి నిరవధిక సమ్మె శిబిరాన్ని సందర్శించిన పిడిఎం రాష్ట్ర అధ్యక్షులు కే శ్రీనివాసరావు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో చేసిన హామీలో భాగంగా అంగన్వాడి అక్క చెల్లెమ్మలకు తెలంగాణ కన్నా అదనంగా వేతనాలు,కనీస సౌకర్యాలు కల్పిస్తానన్న హామీ తుంగలో తొక్కారన్నారు. అంగన్వాడి వర్కర్లు, హెల్పర్లు మినీ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని,కనీస వేతనం రూ. 26000 ఇవ్వాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ అమలు చేయాలని,మినీ సెంటర్ లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిరవధిక సమ్మెలో ఉన్న అంగన్వాడీ కార్యకర్తలపై భౌతిక దాడులకు దిగి అంగన్వాడి సెంటర్ల తాళాలను పగులగొట్టి అందులో ఉన్న పౌష్టికాహారాన్ని వారు దుర్వినియోగం చేస్తున్నారని దీనిని ఖండించారు. గర్భిణీలకు, బాలింతలకు,చిన్న పిల్లలకు అనేక సేవలం దిస్తున్న వారికి కనీస ఉద్యోగ భద్రత లేదని,పెరుగుతున్న ధరలకను గుణంగా వేతనాలు పెంచాలని, సంక్షేమ పథకాలు వారికి కూడా అమలు చేయాలని,అంగన్వాడి కార్యకర్తలపై అసభ్యంగా మాట్లాడిన బొబ్బిలి ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎం రాష్ట్ర అధ్యక్షులు కే శ్రీనివాసరావు, ఎమ్మార్పీఎస్ టౌన్ అధ్యక్షులు ఇజ్రాయిల్, బాబు,దానియేలు,నాగేశ్వరావు,సిరి పాల్గొన్నారు.

# రాష్ట్ర మైనార్టీ సెక్రటరీగా షేక్ ఖాదర్ బాషా ఎంపిక



నరసరావుపేట,మేజర్‌న్యూస్:రాష్ట్ర మైనార్టీ సెక్రటరీ గా నరసరావుపేటకు చెందిన షేక్ ఖాదర్ బాషా ను ఎంపిక చేశారు. ఇప్పటివరకు నియోజవర్గం మైనార్టీ సెల్ అధ్యక్షుడి గా కొనసాగిన షేక్ ఖాదర్ బాషాకు ఇపుడు నూతనంగా రాష్ట్ర మైనార్టీ సెక్రటరీ గా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా షేక్ ఖాదర్ బాషా మాట్లాడుతూ నాకూ నియోజవర్గం నుంచి రాష్ట్ర మైనార్టీ సెక్రటరీ గా నియమించినందుకు నరసరావుపేట హ్యాట్రిక్ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి కి నా ప్రత్యేక అభినందనలు అదేవిధంగా జిల్లా నాయకులకు మరియు నియోజకవర్గ నాయకులకు, కార్యకర్తలకు మరియు మైనార్టీ సోదరులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్థాపించిన నాటి నుండి పార్టీలో కొనసాగుతూ నిబద్ధతో పనిచేస్తూ క్రమశిక్షణ గల నాయకుడిగా, నియోజకవర్గంలో పార్టీని, అభివృద్ధి పథంలో నడిపిస్తూ, పార్టీ చేపట్టే కార్యక్రమాల్లో పార్టీ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, ప్రజా నాయకుడిగా పేరు తెచ్చుకున్న షేక్ ఖాదర్ బాషాకు శుభాకాంక్షలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, మైనార్టీ సోదరి సోదరీమణులు మరియు కార్యకర్తలు తుదితరులు పాల్గొన్నారు.

## కాలనీలు పరిశీలించిన మైలా రాజేష్



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: పట్టణంలోని 11, 12 వార్డుల పరిధిలోని ఎస్సీ, ఎస్టీ కాలనీలను ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు మైలా రాజేష్ పరిశీలించారు. మంచి నీటి సదుపాయం, మురుగునీరు కాల్వలు, రోడ్లు, కరెంట్ పోల్స్ సంబంధించిన సమస్యల ను అక్కడ ప్రజలను అడిగి తెలుసుకున్నారు. వారు చెప్పిన సమస్యలను వార్డు కౌన్సిలర్, మునిసిపల్ చైర్ పర్సన్, మునిసిపల్ కమిషనర్, మునిసిపల్ డి ఈ. దృష్టికి తీసుకు వెళ్లి పరిష్కరించనున్నట్టు రాజేష్ నాయుడు వివరించారు. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు యడ్ల సురేష్, జాన్సన్, వెంకటేశ్వర్లు, ధనరాజు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాల తాళాలు పగలగొడుతున్న అధికారులపై ఆగ్రహం



ఈపూరు, మేజర్‌న్యూస్: మండలంలో అంగన్వాడీ కేంద్రాల తాళాలు రెవిన్యూ, సచివాలయం అధికారులు పగలగొట్టి తెరవడంతో వర్కర్లు, హెల్పర్లు శుక్రవారం ఆందోళనకు దిగారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్వాడి వర్కర్లకు హెల్పర్లకు వేతనాలు పెంచి సమస్యలు పరిష్కరిస్తామని చెప్పి ఐదేళ్లు గడుస్తున్నప్పటికీ పట్టించుకున్నదే లేదని సమ్మె చేపట్టారు. ఈపూరు ఐసిడిఎస్ కార్యాలయం వద్ద అంగన్వాడీ వర్కర్లు హెల్పర్లు సమ్మె చేపట్టారు. అయితే ప్రభుత్వం సమ్మె విరమించుకుని అంగన్వాడీ కేంద్రాలను తెరిచి ఇక్కడ ఉన్న పిల్లలకు భోజనం పెట్టాలని ఆదేశించడంతో వారు నిరాకరించారు. సమస్యలు పరిష్కారం అయ్యేవరకు సమర్పించే లేదని భీష్మించుకు కూర్చున్నారు. అయితే ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలను తెలిసి పిల్లలకి భోజనాలు పెట్టాలని రెవిన్యూ సచివాలయ సిబ్బందికి ఆదేశించటంతో పిడి అరుణ, రెవిన్యూ సచివాలయం అధికారులు అంగన్వాడీ కేంద్రాల తాళాలు పగలగొట్టారు. అందుకు ఆగ్రహించిన అంగన్వాడి వర్కర్లు హెల్పర్లు అసోసియేషన్ ఆధ్వర్యంలో ఐసిడిఎస్ కార్యాలయం వద్ద నుండి ర్యాలీగా బయలుదేరి ఎంపీడీవో కార్యాలయం వరకు నల్ల దుస్తులు ధరించి నిరసన తెలియజేశారు. ఎంపీడీవో కార్యాలయం వద్ద ప్రభుత్వం తమ పట్ల నిరంకుశంగా వ్యవహరించడం పై ఆందోళన చేపట్టారు. ఎంపీడీవో సుధాకర్, పిడి అరుణతో అంగన్వాడి కేంద్రాల తాళాలు పగలగొట్టడంపై మాట్లాడారు. అందుకు వర్కర్లు తాళాలు ఇవ్వమని చెప్పేశారు. ఈ కార్యక్రమంలోసిఐటియు నాయకులు, అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు, అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

## రాజేష్ నాయుడుని కలసిన కాపు సంక్షేమ సంఘం సభ్యులు



చిలకలూరిపేట,మేజర్‌న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చిలకలూరిపేట నియోజకవర్గ ఇన్ ఛార్జిగా నియమితులైన మల్లెలల రాజేష్ నాయుడు ని కాపు సంక్షేమ సంఘం సభ్యులు శుక్రవారం సాయంత్రం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాజేష్ నాయుడుని సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు వున్నారు.

## వైసిపి నాయకులు పఠాన్ మహబూబ్ ఖాన్ తో రాజేష్ నాయుడు భేటి



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పఠాన్ మహబూబ్ ఖాన్(మాబు మేస్త్రి) తో శుక్రవారం వైఎస్ఆర్సిపి చిలకలూరిపేట నియోజకవర్గ ఇంచార్జ్ మల్లెల రాజేష్ నాయుడు భేటి అయ్యారు. ఈ సందర్భంగా మాభూ మేస్త్రి , రాజేష్ నాయుడుని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కోఆప్షన్ సభ్యులు బక్షు మేస్త్రి , మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షులు బేరింగ్ మౌలాలి, షేక్ వలి తదితరులు పాల్గొన్నారు.

## గుర్రం ఉపేంద్రని కలసిన మల్లెల రాజేష్ నాయుడు



నాదెండ్ల, మేజర్‌న్యూస్: నియోజకవర్గ వైసిపి సమన్వయకర్తగా నియమితులైన మల్లెల రాజేష్ నాయుడు శుక్రవారం వైసిపి సీనియర్ నాయకులు గుర్రం ఉపేంద్రని మర్యాదపూర్వకంగా కలిశారు. నాదెండ్ల మండలం అమీన్ సాహెబ్ పాలెం గ్రామంలో ఉన్న ఉపేంద్ర నివాస గృహంలో రాజేష్ నాయుడు ఆయనతో కొద్దిసేపు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఉపేంద్ర , గ్రామ సర్పంచ్ తేళ్ల రాజేష్ , పూనాటి నాగేశ్వరరావు రాజేష్ నాయుడు కి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాదెండ్ల మండల జడ్పిటిసి కాట్రగడ్డ మస్తాన్ రావు , మంగు ఏడుకొండలు , జె సి ఎస్ మండల కన్వీనర్ అల్లాడి రవికుమార్ , మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షులు బేరింగ్ మౌలాలి , నాయుడు వాసు , గుంజి వీరాంజనేయులు, బొంతా రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ వర్కర్ల డిమాండ్లను పరిష్కరించాలి

నరసరావుపేట,మేజర్‌న్యూస్:సమ్మె విరమణకు సమస్యలను పరిష్కరించాలి తప్ప ప్రభుత్వం బెదిరింపులు సరికాదని ఏఐఎఫ్టీయూ (న్యూ) నాయకులుకామ్రేడ్ కూరపాటి కోటేశ్వరరావు ,కొమ్రపాటి ఆదినారాయణ అన్నారు. అంగన్వాడి కార్మికులు ఐసిడిఎస్ ప్రాజెక్టు కింద చిన్నపిల్లలు, గర్భిణీ స్త్రీల సంక్షేమం కోసం కృషి చేస్తున్నారు. నిత్యవసర వస్తువుల ధరలు నానాటికి పెరుగుతున్న కారణంగా జీతాలు పెంచాలని. రిటైర్ అయ్యాక గ్రాడ్యుటి లాంటి సదుపాయం కల్పించాలని, తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఎంతోకాలంగా డిమాండ్ చేస్తున్నారు. విజయవాడలో ధర్నాకు పిలుపునిస్తే జిల్లాల నుంచి రాకుండా పోలీసులు అడ్డుకున్నప్పటికీ3,4 మంది అరెస్టులకు భయపడకుండా ఆందోళన చేశారు. తగినంత ముందుగానే ప్రభుత్వానికి నోటీసు ఇచ్చి,- తుఫాను కారణంగా 8వ తేదీ మొదలు కావలసిన సమ్మెను 12వ తేదీ నుంచి ప్రారంభించారు. ఈ శాఖ మంత్రి చర్చలకు రాకుండా ముఖం చాటేసింది. చర్చలు జరిపిన అధికారులు ప్రధాన డిమాండ్లను పరిష్కరించని కారణంగానే సమ్మె అనివార్యమైంది. ప్రభుత్వం సమస్యలు పరిష్కారా నికి బదులు ఉద్యోగాల నుండి తొలగిస్తానని బెదిరిస్తూ ప్రకటన ఇవ్వడాన్ని ఖండిస్తుంది. అంగన్వాడీల సమ్మెకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని అన్నారు.

## యువగళం ముగింపుసభ గర్జనకు తాడేపల్లి దద్దరిల్లాలి

### ప్రత్తిపాటి పుల్లారావు



చిలకలూరిపేట మేజర్‌న్యూస్: యువగళం పాదయాత్ర ముగింపు సభ గర్జనకు తాడేపల్లి పిక్కటిల్లాలని తెలుగుదేశం పార్టీ శ్రేణులు, మద్దతుదారులకు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు పిలుపునిచ్చారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు బాధ్యత కలిగిన నాయకుడిగా తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్ చేపట్టిన యువగళం పాదయాత్ర ఇప్పటికే అనేక రికార్డుల్ని తిరగాసిందని, రాష్ట్ర రాజకీయాల్లో ఇదొక ప్రత్యేక అధ్యాయంగా నిలిచిపోనుందని ప్రత్తిపాటి అన్నారు. ముగింపు సమయానికి 11 ఉమ్మడి జిల్లాల మీదుగా 3131 కిలోమీటర్ల మేర యువగళం సాగిందని... ఈ దారి మొత్తంలో ప్రజల కష్టాలు వింటూ, కన్నీళ్లు తుడుస్తూ, ఒక భరోసా కల్పిస్తూ లోకేశ్ నిజమైన ప్రజానాయకుడిగా, మాస్ నాయకుడిగా అవతరించారని ప్రత్తిపాటి తెలిపారు. శుక్రవారం చిలకలూరిపేటలోని క్యాంపు కార్యాలయంలో క్లస్టర్, యూనిట్, బూత్ బాధ్యులతో ప్రత్తిపాటి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఆయన బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ, స్థానిక సమస్యలపై సమీక్ష అనంతరం యువగళానికి సంబంధించి ప్రత్యేకంగా మాట్లాడారు. జగన్ అరాచక పాలన, దుర్మార్గాలపై ప్రజల్ని చైతన్యపరచడంలో యువగళం పూర్తిస్థాయిలో విజయవంతమైందన్న ప్రత్తిపాటి, అదే పోరాట స్ఫూర్తిగా ఇకపై ముందుకు తీసుకుని వెళ్లే బాధ్యత తెలుగుదేశం పార్టీ కార్యకర్తలపైనే ఉందన్నారు. పార్టీ అధినేత చంద్రబాబు, జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్, నందమూరి బాలకృష్ణ పాల్గొనబోయే ముగింపుసభను పూర్తిస్థాయిలో విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులు, మద్దతుదారులు అందరికీ ప్రత్తిపాటి సూచించారు.

## వాలంటీర్ల సేవలు వెలకట్టలేనివి: ఎమ్మెల్యే బొల్లా







వినుకొండ, మేజర్‌న్యూస్: వాలంటీర్ల సేవలు వెలకట్టలేనివని, ఈ వ్యవస్థతో అందరికీ అందరికీ ఉపయోగాలు ఉన్నవని వినుకొండ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. పట్టణంలోని కారంపూడి రోడ్ లో గల బ్రహ్మనాయుడు కళ్యాణ మండపంలో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఆధ్వర్యంలో శుక్రవారం నియోజకవర్గ స్థాయి వాలంటీర్ల, గృహసారథుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు మాట్లాడుతూ వాలంటీర్లు చేసే సేవా కార్యక్రమాలు అనేకమని, కరోన సమయంలో వారు చేసిన సేవలు వర్ణనాతీతం అని అన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిలాగా వాలంటీర్లు వ్యవహరిస్తున్న తీరు పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఇలాగే రానున్న రోజుల్లో కూడా ప్రభుత్వం అందజేసే పథకాలు ప్రజలకు ఇంకా చేరువ చేసేందుకు ప్రయత్నం చేయాలని సూచించారు. అలాగే ప్రభుత్వ కార్యక్రమం అయిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం లో నాకు ఎంతో సహకరించి, త్వరితగతిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం వినుకొండ నియోజకవర్గంలో పూర్తి చేసేందుకు మీ యొక్క సహకారం అందించినందుకు ధన్యవాదములు తెలియజేశారు. వాలంటీర్లకు ఇద్దరు గృహ సారథులు గా నియమించి, ప్రభుత్వ పథకాలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు ప్రభుత్వం వేసిన మరో ముందడుగే గృహ సారథులని అన్నారు. గృహ సారథులు కూడా ప్రభుత్వం పట్ల, పార్టీ పట్ల ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. రానున్న రోజుల్లో రాజకీయ అభివృద్ధి కి ఈ గృహ సారథులకే ప్రాధాన్యత కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పిలుపు ఎందుకో..?

### పేట వైసీపీ నేతలకు అధిష్టానం పిలుపు

### హుటాహుటిన తాడేపల్లికు పయనం..ఆ వర్గంలో తీవ్ర చర్చ



నరసరావుపేట, మేజర్ న్యూస్: నరసరావుపేట నియోకవర్గ వైసీపీ ముఖ్య నేతతోపాటు మరో నాయకుడికి అధిష్టానం నుంచి పిలుపు రావడంతో హుటా హుటిన తాడేపల్లి కి తరలి వెళ్లినట్లు సమాచారం. స్థానిక నాయకులకు అనుమానం రాకుండా వారిలో ఒక నాయకుడు గుంటూరు నుంచి వెను దిరిగి నరసరావుపేట వచ్చేసినట్లు తెలిసింది. పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ముఖ్య నేతకు ఎందుకు పిలుపు వచ్చిందోనని ఆ వర్గం నేతల్లో తీవ్ర చర్చ సాగుతోంది. ఇటీవల ఆ పార్టీకి చెందిన సర్వే బృందం సర్వే చేసి, నివేదిక అధిష్టానానికి పంపినట్లు సమాచారం.

ఈ నేపథ్యంలోనే వైసీపీ నేతలను పిలిచారా, ఆ పార్టీలో కొనసాగుతున్న నియోజకవర్గాల నాయకత్వ మార్పు నేపథ్యంలో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అసలు అక్కడికి పిలవడానికి ముఖ్య కారణం ఏమిటన్నది నరసరావుపేట వైసీపీ నాయకుల్లో చర్చనీయాంశంగా మారింది. ఒక వేళ ఇక్కడ కూడా మార్పు ఉంటుందా? పార్టీని బలోపేతం చేసుకోమని చెప్పడానికి పిలిచారా? అనేది తేలాల్సి ఉంది. హుటాహుటిన తరలివెళ్లడంపై ఆ వర్గానికి చెందిన ముఖ్య నాయకుల్లో ఒకింత ఆందోళన నెలకొంది.

## పొట్టిశ్రీరాములు స్మారక చిహ్నాలు ఏర్పాటుకు కృషి: మల్లెల రాజేష్ నాయుడు



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలో పొట్టి శ్రీరాములు స్మారక చిహ్నాలు ఏర్పాటుకు కృషి చేయనున్నట్లు వైసిపి నియోజకవర్గ సమన్వయ కర్త మల్లెల రాజేష్ నాయుడు అన్నారు. శుక్రవారం ఆయన పార్టీ కార్యాలయంలో నిర్వహించిన అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి కార్యక్రమాలలో పాల్గొని మాట్లాడారు. తెలుగు ప్రజల ఆత్మగౌరవ నినాద స్వరం అమరజీవి పొట్టి శ్రీరాములు అని... ప్రతి నియోజకవర్గంలో పొట్టి శ్రీరాములు స్మారక చిహ్నాలు ఏర్పాటు చేసే దిశగా కృషి చేస్తానని మల్లెల రాజేష్ నాయుడు అన్నారు. స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం పొట్టి శ్రీరాములు వర్ధంతి నిర్వహించారు. పార్టీ నాయకులు కార్యకర్తలు శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజేష్ నాయుడు ప్రసంగం కొనసాగిస్తూ పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగం వల్లనే ఆంధ్రరాష్ట్రం ఏర్పడిందని చెప్పారు. ఆయన ఏకంగా 58 రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్ష చేసి తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయారని ఆవేదన వ్యక్తంచేశారు. తెలుగువారి కష్టాలు తీర్చడానికే ఆయన ఆమరణ నిరాహార దీక్ష చేశారని చెప్పారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినా... తెలుగు ప్రజలకు సొంతంగా రాష్ట్రం, ప్రభుత్వం లేకపోవడంతో అప్పట్లో ఎన్నో ఇబ్బందులు పడుతుండేవారని, ఆంధ్రులకు అడుగడుగునా అవమానాలు ఎదురవుతూనే ఉండేవని పేర్కొన్నారు. ఈ అస్పృశ్యతను రూపుమాపడానికే పొట్టి శ్రీరాములు ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం అహింసాయుత ఉద్యమానికి నడుం బిగించారని చెప్పారు. కేవలం శ్రీరాములు గారి వల్లనే మన దేశంలో భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పాటయ్యాయని తెలిపారు. ఆయన ప్రాణత్యాగం నేటి తరానికి ఆదర్శమని, ఆయన చూపిన అహింసా మార్గం తెలుగువారికి ఎప్పటికీ వారసత్వ ఆస్తి అని చెప్పారు. పొట్టి శ్రీరాములు ప్రాణ త్యాగం వల్లనే తెలుగువారికి స్వతంత్ర రాష్ట్రం ఏర్పాటైందని, అలాంటి వ్యక్తి జీవితాన్ని నేటి తెలుగు యువత ఆదర్శంగా తీసుకోవాలని చెప్పారు. వైయస్సార్సీపి నియోజకవర్గ బూత్ కన్వీనర్ యువ నేత విడదల వేణుగోపీనాథ్, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫానీ, వైస్ చైర్మన్ వలేటి వెంకటేశ్వరరావు, కొలిశెట్టి శ్రీనివాసరావు, మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ దరియావలి, నాదెండ్ల జడ్పిటిసి కాట్రగడ్డ మస్తానావు, మురికిపూడి సొసైటీ అధ్యక్షులు ఆరుమళ్ల వెంకట శివ పట్టణ పార్టీ అధ్యక్షులు తలహాఖాన్, విడదల కమలేంద్ర, పొట్టి శ్రీరాములు మాస్టారు, పోలిశెట్టి మస్తాన్ రావు, తులాబంధుల మణి, దరియావలి, రావికింది సాంబశివరావు, పెన్నా సాంబశివరావు, దానం నాగేశ్వరరావు, సామా శ్రీను, పొట్టి బదరీనాథ్, బక్కు మేస్త్రి, నాయుడు వాసు, మున్సిపల్ కౌన్సిలర్లు కోట్యానాయక్, విల్సన్, ఎల్ల ఇందిరా, మీరాభి, అన్నపరెడ్డి శ్రీలక్ష్మి, పుల్లగూర అనూరాధా, రమణీబాయి, కరిముల్లా, యూసుఫ్ వలి, చెమిటిగంటి పార్వతీదేవి, కొచ్చర్ల కిషోర్, తోట సురేష్, యాదాల సుజాత, తాళ్ల అంజిరెడ్డి, జమీల, బిట్ర రాజేంద్ర, మర్రు, మైలా రాజేష్, గుంజి వీరాంజనేయులు, అల్లడి, రవికుమార్, మంగు ఏడుకొండలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బైపాస్ రైల్వే బ్రిడ్జి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే కాసు



పిడుగురాళ్ల టౌన్, మేజర్‌న్యూస్: పిడుగురాళ్ల బైపాస్ రైల్వే బ్రిడ్జి పనులను స్థానిక శాసనసభ్యుడు కాసు మహేష్‌రెడ్డి శుక్రవారం పరిశీలించారు. పిడుగు రాళ్ల పట్టణానికి ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా చేపట్టిన బైపాస్ పనులు తుది దశకు చేరుకున్నాయి. బైపాస్ నిర్మాణంలో కేవలం రైల్వే బ్రిడ్జి పనులు మాత్రమే మిగిలి ఉన్నాయి. బైపాస్ నిర్మాణం చేపట్టి సంవత్సరాలు గడుస్తున్న ప్పటికీ పూర్తి కాకపోవటంతో పట్టణ ప్రజలతో పాటు పలు రాజకీయ పార్టీలు ఆందోళనలు వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి బైపాస్ నిర్మాణం వేగవంతం అయ్యేలా గుత్తేదారు, ప్రభుత్వంతో చర్చలు జరిపి సఫ్లీకృతం అయ్యారు. ప్రస్తుతం బైపాస్ నిర్మాణంలో మిగిలి ఉన్న రైల్వే బ్రిడ్జి పనులను పరిశీలించేందుకు వచ్చిన ఆయనకు నిర్మాణం చేపడుతున్న కాంట్రాక్టర్, ప్రతినిధులు, ఇంజనీర్లు, బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించిన వివరాలను తెలియజేశారు. రైల్వే బ్రిడ్జిలో కాంట్రాక్టర్ కట్టాల్సిన బ్రిడ్జికి సంబంధించిన పనులు పూర్తయ్యాయని, కేవలం రైల్వేకి సంబంధించిన స్టీలు గడ్డర్ల నిర్మాణమే మిగిలి ఉందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మాణాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నానని, బైపాస్ నిర్మాణం త్వరత గతిన పూర్తి చేయాలని, అవసరమైతే రాత్రి, పగలు పనిచేసి పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఆయనతోపాటు మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ ముడాల వెంకటేశ్వర్లు, మైనార్టీ నాయకులు గఫార్, ఎంపీపీ అల్లు సత్యవతి పిచ్చిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ ముక్కంటి తదితర వైసీపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.